

కాళేశ్వరం ఆర్చిగేటుకు భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లకు కార్యాచరణ

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మహదేవపూర్(కాళేశ్వరం)/ కాటారం, డిసెంబర్ 24 : కాళేశ్వరముక్తీశ్వర క్షేత్రంలో సరస్వతీ నది పుష్కరాలకు కార్యాచరణతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన మహదేవపూర్, కాటారం మండలాల్లో పర్యటించారు. మహదేవపూర్‌లో రూ.36 వ్యయంతో కాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆర్చ్ గేట్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 14 నుంచి ప్రారంభమయ్యే సరస్వతీ నది పుష్కరాలకు మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నట్లు తెలిపారు. వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. మహదేవపూర్ నుంచి కాళేశ్వరం వరకు జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నట్లు తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్‌తో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం మంత్రి మాట్లాడుతూ క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వారికి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో కాళేశ్వరం ఆలయ ఈవో మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయి, ట్రైడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చీమల సందీప్, మహేశ్, జాడి మహేశ్వరి, పంతకాని సమ్మయ్య, వంశవర్ధన్‌రావు, తోటపల్లి ప్రశాంత్, నవీన్‌రావు, రవీందర్‌రావు, వెంకట్ రెడ్డి, ప్రబాకర్, రఘు, విక్రమ్, మజీద్, లచ్చిరెడ్డి, రఘువీర్, అశోక్, శ్రీకాంత్, ఆంగోత్ సుగుణ, పాస్టర్లు ప్రభుదాస్, సదానందం, అబ్రహం, డేవిడ్ మార్క్, సుందర్ పాల్గొన్నారు.

మంత్రికి వినతుల వెల్లువ..

మంత్రి శ్రీధర్‌బాబుకు పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చి విన్నవించారు. మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో బాలికల హాస్టల్ పనులు ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, మహాముత్తారం మండలాధ్యక్షుడు శ్రావణ్, తరుణ్ వినతిపత్రం ఇచ్చారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, ఉద్యోగాలను రెగ్యులర్ చేసి పే స్కేల్ అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దల సుదర్శన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, జిల్లా నాయకులు ఆకుదారి రాజు, విజయ, నలిని మంత్రికి విన్నవించారు. జిల్లా అట్రాసిటీ కమిటీ కాలపరిమితి పూర్తయినందున నూతన కమిటీని కలెక్టర్ ద్వారా ఎన్నిక చేయించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మంత్రి మధు, నాయకులు ఆత్కూరి బాలరాజు, బొబ్బిలి వెంకటయ్య, జక్కయ్య కోరారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు ,పెండింగ్‌లో ఉన్న రీఎంబర్స్‌మెంట్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరిరాజ్, ఉద్యోగులు రాజు, మహేశ్, శ్రీనివాస్, సంపత్ మంత్రిని కోరారు. పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

ఎస్సై అశోక్‌కు క్యాష్ రివార్డు

గణపురం, డిసెంబర్ 24 : గంజాయి అక్రమ రవాణా కేసులో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు ఎస్సై రేఖ అశోక్ మంగళవారం ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా క్యాష్ రివార్డు అందుకున్నారు. రెండు రోజుల క్రితం మండలంలోని రవీనగర్ మీదుగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు నిందితులను పట్టుకొని వారి నుంచి 160 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.. నిందితులకు శిక్ష పడేలా కోర్టుకు ఆధారాలు సమర్పించినందుకు ఎస్సై ఈ రివార్డును అందుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

CHANGE OF NAME

★I,Chilumula Rajeswari W/o. Bokka Krishna (Old Name) R/o 10-113/8, Palakurthy, Jangaon, T.G. hereby declare that I have changed my name to **Bokka Laxmi (New Name).**
NTW-000

CHANGE OF NAME

★I, **YANUMULAPALLI ASHOK** (Old Name) R/o H.No: 10-13-134/IV/503, Sai Ammu Residency, Kashibugga, Chowrastha Warangal-506002, T.G. Have Changed my Name as **YENUMULAPALLY ASHOK** (New Name).
NTW-000

CHANGE OF NAME

I, **MOHAMMED JEELANI QUADRI, S/O, MOHAMMED ABDUL RAHEEM, (New Name),** R/o H.No. 11-23-475, Mominpura, LB. Nagar, Warangal District TG,Have Changed my name from **MOHAMMED JEELANI, S/O. MOHAMMED ABDUL RAHIM (OLD NAME),**To **MOHAMMED JEELANI QUADRI, S/O, MOHAMMED ABDUL RAHEEM(New Name),** and Solemnly Declare.

CHANGE OF NAME

I, **BILQUIS BEGUM (New Name),** R/o H. No. 20-11-150, Sadar Chowk, Fort Warangal, Beside Ajmeri Mosque, Warangal Dist, Telangana State-506002,Have Changed my name from **BILQIS BEGUM(OLD NAME),**To **BILQUIS BEGUM (New Name),** and Solemnly Declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అటవీ గ్రామాల్లో ట్రైబల్ హాట్స్

- **మంత్రి దనసరి అనసూయ సీతక్క**
- **ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

ఏటూరునాగారం/కన్నాయిగూడెం/ మంగపేట, డిసెంబర్ 24 : జిల్లాలో పలు ప్రాంతాలను టూరిస్టులు ఆకర్షించే విధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అటవీ ప్రాంతంలో ఉన్న చిన్న చిన్న గూడేల్లో ట్రైబల్‌హట్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లిలో అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి క్వార్టర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రామన్నగూడెం నుంచి పప్కాపురం వెళ్లే రోడ్డు, రాంనగర్‌లో డైనేజీ నిర్మాణం, రాంనగర్‌లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. సాయిబాబా ఆలయంలో వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కన్నాయిగూడెం మండలకేంద్రంలోని రైతు వేదికలో 27మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కొత్తూరు వరకు, మండలకేంద్రం నుంచి చిట్యాల, భూపతిపూర్ వరకు రూ.కోటి 20లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మంగపేట మండల కేంద్రంలో రూ.36లక్షలతో నూతనంగా నిర్మించిన అటవీరేంజ్ అధికారి క్వార్టర్స్‌తోపాటు, బ్రాహ్మణపల్లి, దోమెడ, నిమ్మగూడెం గ్రామాలకు మంజూరైన నూతన రోడ్డు పనులు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో గట్టమ్మ, రామప్ప, లక్నవరం, మేడారం, మల్లూరు, బొగత జలపాతం, అభయారణ్యంలో బ్లాక్ బెర్రీలాంటి చారిత్రాత్మక ప్రదేశాలు ఉన్నాయని, టూరిస్టులను ఆకట్టుకునే విధంగా వీటిని మరింత ప్రచారం చేయాలని మీడియాను కోరారు. రామప్పలో రూ.70కోట్లతో టూరిజం విలేజ్‌గా డెవలప్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, కాళేశ్వరం సర్కిల్ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్‌వో రాహుల్‌కిషన్‌జాదవ్, ఎఫ్‌డీవో వజ్రారెడ్డి, ఎంపీడీవోలు భద్రు, అనిత, ఇన్‌చార్జి అటవీ రేంజ్ అధికారి అశోక్‌కుమార్, డీఆర్వో ఎం కోటేశ్వర్, ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్లు జగదీశ్వర్, వేణుగోపాల్, తోట రవీందర్, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మాజీ జడ్పీటీసీలు నామ చందు, వలియాబీ, నాయకులు చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

చిన్నబోయినపల్లిలో అటవీశాఖ డీఆర్వో క్వార్టర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

మహదేవపూర్ : బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మహదేవపూర్ (కాళేశ్వరం)/ మల్హర్, డిసెంబర్ 24 : మహదేవపూర్ మండలకేంద్రంలో ఇటీవల మృతి చెందిన కారుపాక కొమురమ్మ కుటుంబాన్ని, పల్గుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మానెం లస్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతడిని మంగళవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. అలాగే మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు అన్నమనేని లక్ష్మణ్‌రావు (60) సోమవారం మృతిచెందగా మంగళవారం పుట్ట మధు ఆయన మృతదేహంపై పార్టీ పతాకం, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మధు వెంట బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, బీఆర్ఎస్ పలిమెల మండలాధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, వెన్నంపల్లి మహేశ్, మల్హర్ మాజీ జడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మల్క రాజేశ్వర్‌రావు, అన్నంనేని మధు తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లలో జాప్యం చేస్తే కఠిన చర్యలు

ములుగురూరల్, డిసెంబర్ 24 : ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి రాంపతి హెచ్చరించారు. మంగళవారం కన్నాయిగూడెం గ్రామంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ క్రమంలో పరిశీలన నిమిత్తం వెళ్లిన గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ ధాన్యాన్ని ఆరబెట్టిన అనంతరం గన్నీ బ్యాగులలో నింపి లారీల్లో మిల్లులకు పంపించిన క్రమంలో మాయిశ్చర్ రాలేదని కటింగ్‌లు పెడుతున్నారని రాంపతి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రాంపతి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని, నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ల నియామకం

బల్ల మహేందర్

కృష్ణకాలనీ, డిసెంబర్ 24 : అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లుగా బల్ల మహేందర్, ఇందారపు శివకుమార్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు కలెక్టర్ రాహుల్‌శర్మ ద్వారా వచ్చినట్లు మంగళవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. తమ నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే జీఎస్ఆర్, సీనియర్ న్యాయవాది, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూనూరు సురేశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుద్దీపాల వెలుగులో సుభాష్‌కాలనీలోని బెతెస్డ ప్రార్థన మందిరం

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

కృష్ణకాలనీ, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రార్థన మందిరాలు ముస్తాబయ్యాయి. చర్చిల నిర్వాహకులు ప్రార్థన మందిరాల ఆవరణలో విద్యుద్దీపాలతో కూడిన స్టార్స్, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. చర్చిలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పాస్టర్లు అన్ని ఏర్పాట్లు చేశారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 24 : జిల్లాల ప్రజలకు కలెక్టర్ రాహుల్‌శర్మ మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ఘనంగా జరుపుకోవాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయికి విద్యార్థిని, పీడీ ఎంపిక

వెంకటాపూర్, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని మైనార్టీ కళాశాలలో చదువుతున్న వేదజేష్టిత, కళాశాల పీడీ నవ్యలు రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వందన తెలిపారు. ఈ నెల 31నుంచి జనవరి 2వ తేదీ వరకు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు షాట్‌పుట్‌లో పీడీ నవ్య, డిస్కస్‌త్రోలో వేదజేష్టితలు ఎంపికైనట్లు తెలిపారు. వారిని ప్రిన్సిపాల్, కళాశాల బృందం అభినందించారు.

సమన్వయంతో పనిచేయాలి : డీఎంహెచ్‌వో

సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్‌రావు

ఏటూరునాగారం, డిసెంబర్ 24 : వైద్యాధికారి నుంచి ఆశ కార్యకర్త వరకు సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు కోరారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం వైద్యాధికారులు, ఆయుష్మాన్ డాక్టర్లు, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. పీహెచ్‌సీల వారీగా సమీక్షలు చేయాలని సూచించారు. పీహెచ్‌సీలు, ఉపకేంద్రాల్లో సదుపాయాల కోసం వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం మండలకేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను మంగళవారం గోపాల్‌రావు సందర్శించి ఆరోగ్య మహిళా కేంద్రం పనితీరును, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం అధికారి పవన్‌కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ వెంకటరెడ్డి, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ మహేందర్, వైద్యాధికారులు సుమలత, మమత, సంపత్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

గోవిందరావుపేటలో చెక్కులు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ , తహసీల్దార్, ప్రజాప్రతినిధులు

తాడ్వాయి/గోవిందరావుపేట : తాడ్వాయి మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కోసం దరఖాస్తు చేసుకున్న 28మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవిందర్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు ఉన్నారు. గోవిందరావుపేట మండలకేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను తహసీల్దార్ సృజన్‌కుమార్ అధ్యక్షతన పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి పంపిణీ చేశారు. 60 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల కింద రూ.60,6196లతోపాటు 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల కింద రూ.13లక్షల74 వేలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ, కొం పెల్లి శ్రీనివాస్‌రెడ్డి, డీటీ సతీశ్, ఆర్ఐలు రాజేందర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి

- **ఏటీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు**
- **రెండో రోజుకు చేరిన సీఆర్టీల సమ్మె**

ఏటూరునాగారం, డిసెంబర్ 24 : గత 20 యేళ్లుగా ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిస్తున్న సీఆర్టీలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏటీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సప్క నాగరాజు కోరారు. సీఆర్టీలు రెండు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. మంగళవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్టీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య సమ్మెకు మద్దతు పలికారు. కార్యక్రమంలో సీఆర్టీల సంఘం రాష్ట్ర ఉపాధ్యాయుడు పొడెం రవీందర్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండపెల్లి సత్యం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఈక మహాలక్ష్మి, పకల గంగ, మమత, రాధిక ఉన్నారు. సమ్మెకు లంబాడీ హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్, ఏహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బచ్చల ఎర్రయ్య, సమ్మెలో సీఆర్టీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమేశ్వర్, జిల్లా అధ్యక్షుడు కొండా రామయ్య, సుమారు వందమంది సీఆర్టీలు పాల్గొన్నారు.

కొనుగోలు రసీదు తప్పక తీసుకోవాలి

అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 24 : వినియోగదారులు కొనుగోలుకు సంబంధించిన రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేయగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ ఏడాది ప్రభుత్వం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్‌ను ప్రకటించినట్లు తెలిపారు. కొనుగోలు చేసే వస్తువులకు బాధ్యతగా బిల్లులు తీసుకుని భద్రపరచుకోవాలని, వస్తువు పాడైతే నిర్ణీత సమయంలో వినియోగదారుల హక్కుల ఫోరంలో ఫిర్యాదు చేసి జరిగిన నష్టానికి పరిహారం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. తూనికలు, కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులతో కూడిన కరపత్రాన్ని అదనపు కలెక్టర్ అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీఐసీ ఇన్‌చార్జి అధికారి మల్లయ్య, డీఆర్డీవో నరేశ్, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, రైస్ మిల్లర్స్, గ్యాస్, దుకాణ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

గణపురం : వానకాలం సంబంధించిన మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం మండలంలోని సీతారాంపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, శ్రీ లక్ష్మీ నర్సింహ రైస్ ఇండస్ట్రీస్ పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి, నమోదుల్లో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు.

భార్యే చంపించింది

- **వివాహేతర సంబంధంతోనే ఘాతుకం**
- **వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవీందర్**
- **నలుగురు నిందితుల అరెస్టు**

ములుగురూరల్, డిసెంబర్ 24 : వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తనే చంపించింది ఓ మహిళ. ఈ ఘటన ములుగు జిల్లాకేంద్రంలోని బండారుపల్లి రోడ్డులో ఈ నెల 22న జరిగింది. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు డీఎస్పీ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసి 24 గంటల్లో ఛేదించారు. హత్యకు కారణమైన శ్రీను (37) భార్య ఓర్సు స్వప్నతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. బుధవారం డీఎస్పీ రవీందర్ తన కార్యాలయంలో వివరాలను వెళ్లడించారు. గోదావరిఖనికి చెందిన ఓర్సు శ్రీను వృత్తి రీత్యా డ్రైవర్‌గా పని చేస్తూ హనుమకొండలో నివాసం ఉంటున్నాడు. శ్రీను భార్య స్వప్న హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బుర్ర సంతోశ్‌తో కొంతకాలంగా వివాహేతర సంబంధం పెట్టుకుది. వారికి భర్త అడ్డుగా ఉంటున్నాడని, తాగుడుకు బానిసై తరుచూ వేధిస్తున్నాడనే నెపంతో స్వప్న, సంతోశ్ శ్రీనును హత్య చేసేందుకు పథకం రచించారు. ఇందులో భాగంగా సంతోశ్‌కు స్వప్న రూ.30 వేలు ఇచ్చింది. శ్రీనును హత్య చేసేందుకు సంతోశ్ అతని స్నేహితులైన నడికూడ మండలం కంఠాత్మకూర్‌కు చెందిన ఆకుల అనిల్, బెల్లంకొండ చంద్రమోహన్ సహాయం తీసుకున్నాడు. నిందితురాలు స్వప్న 21వ తేదీన భర్త శ్రీనును మేడారం వెళ్లి దర్శనం చేసుకుందామని చెప్పి రాత్రి 8గంటలకు హనుమకొండ నుంచి అనిల్, చంద్రమోహన్‌తో కలిసి ఆటోలో మేడారానికి వచ్చింది. ఆటో వెనుక కారులో సంతోష్ బయలుదేరి రాత్రి 11:30 గంటలకు ములుగుకు చేరుకున్నాడు. శ్రీనుకు మద్యం తాగించి గొడవ పడి పెద్ద బండ రాయితో తలపై కొట్టాడు. చనిపోయాడని నిర్ధారించుకున్న అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. ఎస్సై శబరీష్ ఆదేశాల మేరకు ప్రస్రా సీఐ రవీందర్, ములుగు ఎస్సైలు వెంకటేశ్వరావు, లక్ష్మారెడ్డి సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకునేందుకు విచారణను వేగవంతం చేశారని డీఎస్పీ తెలిపారు. దర్యాప్తులో భాగంగా ములుగు సీసీ టీవీ కమాండ్ కంట్రోల్ ద్వారా నిందితులు ఉపయోగించిన ఆటోతో పాటు మారుతి ఆస్ట్రా వాహనాలను గుర్తించారు. బుధవారం ఉదయం 9గంటలకు గట్టమ్మ గుడి సమీపంలో నిందితులను అరెస్టు చేసి వారి నుంచి ఐదు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నిందితుల అరెస్టు చూపి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవీందర్

డీసీఆర్‌బీ డీఎస్పీగా కిశోర్‌కుమార్

ఎస్పీకి మొక్క అందిస్తున్న కిశోర్‌కుమార్

ములుగురూరల్, డిసెంబర్ 24 : ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కీలక కార్య